సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 10 జూన్ 2024 | పేజీలు 8

## హైదరాబాదులో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఘన స్వాగతం

### ఎమ్మెల్యే అయిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ వెళ్లిన దగ్గుపాటి

- ఘన స్వాగతం పలికిన సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అనంతపురం వాసులు
- భారీ ఊరేగింపు నిర్వహించిన సన్నిహితులు, శ్రేయోభిలాషులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంతపురంలోనే కాకుండా హైదరాబాదులో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆయన తొలిసారిగా హైదరాబాద్ వెళ్లారు. దీంతో ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు, స్నేహితులు, అలాగే అనంతపురం

మిగతా 4లో

## ఆ అధికారిణే ఏమంతా ప్రత్యేకం!?

### అనంత ప్లానింగ్‌లో ఏక చత్రాధిపత్యం




- ఆపదవస్తే పై వారిపై నెట్టేసి తప్పించుకునే నైజం
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి..
- నిఘా పెట్టకుంటే తప్పదు ఎవరికైనా మూల్యం



### తండ్రికి అనారోగ్యం చాటున జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం

- ఎవరు ఊహించని విధంగా బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు
- ప్రభుత్వం ఏదైనా పాతుకుపోయి మరీ విధులు

ఆమె స్వతహాగా ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకోలేదు. తండ్రికి ఆరోగ్యం సరిగాలేదని జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ అవకాశం కల్పించారు. అయితే అప్పటికే ఎంతోమంది ఆమెతో పాటు పెద్దవారికి ఆరోగ్యం సరిగా లేదన్న కారణం కాకుండా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాల్లోకి చేరారు.

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :

అది కూడా జూనియర్ అసిస్టెంట్ గానే. అయితే ఈమెకే ఎందుకో అంత ప్రత్యేకత ఏమో గాని 2019లో మన టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ రాముడు స్పెషల్ కేసు అంటూ జూనియర్ అసిస్టెంట్ అయిన ఈమెను బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ గా కన్వర్జేషన్ చేసేలా ఆర్డర్స్ వర్తింపజేశారు. ఇక్కడ కోస మెరుపు ఏమిటంటే బీటెక్, ఎం టెక్ లు చదివిన ఎంతోమంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారు, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. అయితే ఎందుకో మరి ఏమి ఆశించాడో ఏమో మరి ఆ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఏపీలోనే ఎక్కడలేని విధంగా జూనియర్ అసిస్టెంట్ అయిన ఈమెను బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా అవకాశం కల్పించడంపై ఎన్నో బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



మిగతా 04



శ్రీ లక్ష్మీనరసింహస్వామిని

## దర్శించుకున్న అనంత జిల్లా కలెక్టర్

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో పెన్నహోబిలం క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం వచ్చిన జిల్లా కలెక్టర్‌ను దేవదాయ శాఖ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మేళ తాళాలతో కలెక్టర్ దంపుతుల చేత ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. అనంత రం ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు స్వామివారి మూలమూర్తి చెంత వారి నామ గోత్రాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి కలెక్టర్ వినోద్ కుమార్‌కు స్వామి శ్వేత వస్త్రం కప్పి శ్రీవారి ఆశీర్వచనం అందించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అర్చకులు కలెక్టర్ దంపతులకు పెన్నహోబిలం క్షేత్రం విశిష్టత ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు, ఎస్సై రాఘవేంద్రప్ప, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్ పాల్గొన్నారు.

## కదిరి ఎమ్మెల్యే కందికుంటకు మంత్రి పదవి ఇవ్వాలి

- రాయలసీమలో బీసీలలో బలమైన నాయకుడు.. ఎమ్మెల్యే కందికుంట
- చేనేత సామాజిక వర్గంలో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే.
- టిడిపి నాయ కులు



రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలలో కూటమి ఘనవిజయం తర్వాత ఎవరికి మంత్రి యోగం దక్కుతుందో అని ప్రజలలో కుతూహలం ఎక్కువగా ఉంది. కూటమి క్లీన్ స్వీప్ చేసిన అనంతపురం జిల్లాలో అయితే ఇంకా ఎక్కువగా ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే టీడీపీకి పెట్టని కోట అని చెప్ప వచ్చు. ఈ జిల్లాలో బీసీలలో బలమైన నాయకుడు..

కదిరి, మేజర్ న్యూస్ :

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్. చేనేత సామాజిక వర్గానికి చెందిన కందికుంట మంత్రి పదవి ఇస్తే రాష్ట్రంలోని బీసీలకు చేనేతల అభివృద్ధికి కృషి చేస్తారని టిడిపి నాయకులు పేర్కొంటున్నారు. కదిరి నియోజకవర్గంలో గెలవడం అంటే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పై గెలవడంతో సమానం అని చెప్ప వచ్చు. ఈ నియోజక వర్గం పై మాజీ సీఎం జగన్ ప్రభావం, రెడ్ల ఆధిపత్యం, ముస్లింల బలం ఎక్కువగా ఉన్నాయి.

మిగతా 3లో





## జనసేన ఆధ్వర్యంలో
# విజయోత్సవ వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్ ఆధ్వర్యంలో కూటమి గెలిచినందుకు జనసేన పార్టీ సంబరాలను ఆదివారం నిర్వహించారు. ముందుగా ఎన్.టీ.ఆర్ సర్కిల్ నందు బాణసంచా పేల్చి, ఎన్.టీ.రామారావు విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. అనంతరం కాసంశెట్టి సుధీర్ మాట్లాడుతూ కూటమి గెలవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని వస్తుంది. అభివృద్ధి జరుగుతుంది. యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు తెలిపారు. బెలుగుప్ప మండలంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు త్రివేది నాయుడు, శివ, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, నాయకులు మనోహర్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మధు నాయకులు కృష్ణ, నాని, రవి నాయక్, శేఖర్, గుండు నాయక్, రుద్రస్వామి నాయక్, రామమూర్తి, అజయ్, గణేష్, మారుతి, మారుతి ప్రసాద్, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధానిగా మూడోసారి
# నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం

### సంబరాలు చేసుకున్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రిగా మూడవ సారి నరేంద్ర దామోదర్ మోడీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో ప్రసిడెంట్ ద్రౌపదీ ముర్ము నరేంద్రమోడీతో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విడపనకల్లు మండల కేంద్రంలోని జనసేన, టిడిపి, బిజెపి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుతూ బస్టాండ్ కూడలిలో మోడీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు.

# నేడు నవరత్నముల నాటక ప్రదర్శన

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శాపురం గ్రామంలో సోమవారం రాత్రి నవరత్నముల నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు శాపురం గ్రామ పెద్దలు వెంకటేష్ నాయక్, కృష్ణా నాయక్, హనుమంత నాయక్, నాగరాజు నాయక్, తెలిపారు. ఈ ఉచిత నాటక ప్రదర్శనకు ప్రజలందరూ తరలిరావాలని శాపురం గ్రామ పెద్దలు కోరారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో ఆదివారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సందడి నెలకొంది 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంతో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించారు. వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు అక్కులప్ప, సుబ్బలక్ష్మి లకు పూర్వ విద్యార్థులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. వారు చదువుతున్న సమయంలో అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారు ఏ విధంగా స్థిరపడ్డారో ఒకరినొకరిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సంతోషంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి, శివాజీ, ఎర్రిస్వామి, జిలాన్, గణేష్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు అధినేత రామోజీరావుకు
# ఘన నివాళులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే కమిటీ ఆధ్వర్యంలో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావుకి సంతాప సభ ఏర్పాటు ఆదివారం పట్టణంలోని సమైక్యాంధ్ర భవనంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు కమలాక్షుడి ఆధ్వర్యంలో రామోజీ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పత్రికా, మీడియా, టీవీ రంగాలలో ఎనలేని ప్రతిభ చాటిన రామోజీరావు చరిత్రలో నిలిచిపోతారని కమలక్షుడు గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి చలనచిత్ర రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి అనేకమంది కళాకారులను తయారు చేసిన గొప్ప మహానీయుడు రామోజీరావు అని కొనియాడారు. రామోజీ స్థాపించిన సంస్థలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధిని కల్పిస్తూ నీతి నిజాయితీ, నిక్కచ్చి వార్తలు రాసేందుకు ఎంతోమంది విలేకరులను తయారు చేసిన మహనీయుడు మరణించడం అత్యంత దుదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు రుద్రముని, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాజా, ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్, విలేకరులు రామంజప్ప, వెంకటేశులు, శోభన్ బాబు, శివకుమార్, రామాంజనేయులు, వీరన్న, రఘు, షఫీ, శివప్రసాద్ ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన అధినేత పవన్ కళ్యాణ్
# విజయం చారిత్రాత్మకం

### కూటమి అభ్యర్థుల గెలుపులో కాపులది పెద్దన్న పాత్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ విజయం ఓ చారిత్రాత్మకమని.. ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపులో కాపులు పెద్దన్న పాత్ర పోషించారని బలిజ కుల సీనియర్ నాయకులు పేరూరు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వారి వ్యక్తిగత కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా కాపు బలిజ, ఒంటరి, తెలగ కులాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నో ఏళ్ల నుంచి ముఖ్య భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ క్రమంలోనే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సార్వత్రిక ఎన్నికల్లో కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని కోరడంతో, రాష్ట్రంలో కాపులందరూ సంఘటితమై ఈ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా కష్టపడి జనసేన, కూటమి అభ్యర్థులను గెలిపించారన్నారు. ఈ సందర్భంగా పిఠాపురం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన పవన్ కళ్యాణ్‌కు జిల్లా బలిజ కులస్తుల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ కుల నాయకులు వెన్నెల కృష్ణ, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జనసేన నాయకులు తోట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బాలకృష్ణకు శాలువ, పూలమాలతో సత్కరిస్తూ జనసేన నాయకుల శుభాకాంక్షలు..

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయిజిల్లా చిలమత్తూరు మండలం హిందూపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ ఆదివారం హిందూపురానికి వచ్చిన సందర్భంగా కొడికొండ చెక్పోస్టులో నందమూరి బాలకృష్ణ కు చిలమత్తూరు మండలం జనసేన పార్టీ నాయకులు బాలకృష్ణ కు స్వాగతిస్తూ శాలవ పూలమాలతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, చిన్న ప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, రమణ, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్టియు 78వ ఆవిర్భావ వేడుకలు అనంతపురం ఎస్టియు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వమే నిజాం ప్రభుత్వ కాలంలో ఏర్పడిన ఎస్టియు సంఘం ఉద్యమాలే ఊపిరిగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా, న్యాయబద్ధమైన సమస్యలపై పోరాటాలలో ముందు ఉండే సంఘంగా వెలుగొందుతూ.. నేడు 78వ వసంతోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఎస్టియు వ్యవస్థాపకులు వీణ విజయరామ రాజు, మగ్దూం మొహిద్దిన్ సేవలు మరువలేనివని తెలియజేశారు. ఎస్ టి యు రాష్ట్ర నాయకులు సూర్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని తెలియజేశారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 117, 128 జీవోల ను రద్దు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన ప్రధాన కార్యదర్శి సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ రాష్ట్ర నాయకులు శివయ్య చారి సురేష్ కుమార్ పూర్వ అధ్యక్షులు రామన్న గోవిందు జిల్లా నాయకులు శ్రీనివాసులు రాజశేఖర్ కిషోర్ కుమార్ రామకృష్ణ విరుపాక్షి గౌడ్ కృష్ణమూర్తి నాయుడు మల్లికార్జున నాగభూషణం వీరాంజనేయులు రామకృష్ణ రామాంజనేయులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిని ఢీకొన్న ద్విచక్ర వాహనం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో యువకుడిని ద్విచక్ర వాహనం ఢీకొని బసవరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్సల కోసం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉరేసుకుని రైతు ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మండలం మంగళ కుంట గ్రామానికి చెందిన కురుబ నాగరాజు (34) అనే రైతు తన వ్యవసాయ పొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేస్తుంది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అరణి శ్రీనివాసులుకు మంత్రి పదవి ఇవ్వాలి..

## దత్తాత్రేయ రాయల్

అనంతపురం విద్య మేజర్ న్యూస్

రాయలసీమ జిల్లాలోని 52 నియోజకవర్గాల్లో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఏకైక సీనియర్ నాయకులు తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులుకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవిని కేటాయించాలని దత్తాత్రేయ రాయల్ కోరారు. 2009 లో ప్రజారాజ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా చిత్తూరు నుండి పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయి, ఆ తర్వాత ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షునిగా కూడా శ్రీనివాసులు పని చేశారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున తిరుపతి నియోజకవర్గంలో 65 వేల మెజార్టీతో గెలుపొందిన అరణి శ్రీనివాసులుకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాల్లో బలమైన సామాజిక వర్గంగా ఉన్న బలిజలకు ప్రాధాన్యత ఇవ్వాలని.. అందులో భాగంగా శ్రీనివాసులుకు మంత్రి పదవి కేటాయించాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు దత్తాత్రేయ రాయల్ విజ్ఞప్తి చేశారు.

## కదిరి ఎమ్మెల్యే కందికుంటకు మంత్రి పదవి ఇవ్వాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

వీటన్నిటిని తట్టుకొని ఏకంగా 20 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ఏకైక నాయకుడు కదిరి ఎమ్మెల్యే కందికుంట అని ఆయన అభి మానులు పేర్కొంటు న్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ ఇంచార్జ్ గా ఉన్న పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పట్టుబట్టి మైనారిటీకి టికెట్ ఇచ్చి పదుల సార్లు ప్రచారం చేసి ఎలాగైనా కందికుంటను ఓడిం చాలి అని చేయని ప్రయత్నం లేదు. ఇన్ని కుట్రలను తన వ్యూహాలతో తిప్పికొట్టిన బీసీల నాయకుడు కందికుంట రాష్ట్రంలో చేనేత సామాజికవర్గం తరుపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే కందికుంట. ఈ సామాజిక వర్గం ఈ ఎన్నికల్లో టీడీపీ వైపు బలంగా నిలబడింది. మంగళగిరిలో ఈ సామాజికవర్గం మద్దతు వల్లే టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ కి దాదా పు తొంబై వేల పైనే మెజారిటీ వచ్చింది. చేనేత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కందికుంట మంత్రి పదవి ఇవ్వా లని కదిరి నియోజ కవర్గం లోని టిడిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం బాగేపల్లి కర్ణాటక బార్డర్ టోల్గేట్ వద్ద హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. మూడోసారి హిందూపురం ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా మొదటిగా హిందూపురానికి రావడంతో తెలుగు తమ్ముళ్లు సంతోషం వ్యక్తం చేశారు. హిందూపురంలో మూడు రోజులు పాటు ఇక్కడే ఉంటారని సమాచారం. తెలుగుదేశం పార్టీ నాయకులతో సుదీర్ఘంగా సమావేశాలు ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించనట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నాలుగు గొర్రె పిల్లలు మృతి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : కుక్కలు దాడి చేసి నాలుగు గొర్రెపిల్లలు మృతిచెందిన ఘటన ఆదివారం ఉదయం వెలుగు చూసింది. మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లిలో ఈ ఘటన జరిగింది. బాధితుడు రామచంద్ర కథనం మేరకు ఇంటి పక్కనే దొడ్డిలో గొర్రెలను ఉంచేవాడినన్నారు. అయితే ఆదివారం ఉదయం ఊర కుక్కలు దాడి చేసి నాలుగు గొర్రె పిల్లలను చంపి వేసేయన్నారు. తాను నిరుపేదనని గొర్రెలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానన్నారు. సుమారు 25000 నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆ నిరుపేద రామచంద్ర కోరాడు. ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటున్నా, ఈ దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎప్పుడూ లేనిది ఈరోజు కుక్కలు దాడి చేయడం విచారకరమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# నొళంబుల చరిత్రలు రికార్డు కావాలి..

## - బండి నారాయణస్వామి



అనంతపురం, మేజర్ న్యూస్ : నొళంబుల చరిత్రను రికార్డు చేయడం అన్నది సిద్ధగిరి శ్రీనివాస్ చేసిన ఒక సాహసోపేతమైన ప్రయత్నం అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ బండి నారాయణస్వామి కొడియాడారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన "నొళంబ వాడి" పుస్తక పరిచయసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మడకశిర ప్రాంతానికి చెందిన రచయిత సిద్ధగిరి శ్రీనివాస్ తన స్థానిక చరిత్రను రికార్డు చేయాలన్న ఒక తలంపులోంచి ఈగొప్ప చరిత్ర రచన పుట్టుకు వచ్చిందని, అది చరిత్రకు కొత్త చేర్పు అయిందని రచయితను ఆయన అభినందించారు. జిల్లా రచయితల సంఘం అనంతపురం ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిచయ సభకు ఆ సంఘం అధ్యక్షులు డా. జెన్నే ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ చరిత్ర అధ్యయనం నానాటికి కుంటుపడుతోందని ప్రతి ఒక్కరూ చరిత్ర అధ్యయనంపై దృష్టి పెట్టాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ సిద్ధగిరి శ్రీనివాసులు యొక్క సునిశితమైన పరిశీలన జ్ఞానం ఈ పుస్తక రూపకల్పనకు దారితీసిందని, ఇలాంటి మరెన్నో పుస్తకాల రూపకల్పనకు ఆయన శ్రీకారం చుట్టాలని అన్నారు. ఆత్మీయ అతిథి "ఫర్ ద సొసైటీ చారిటబుల్ ట్రస్ట్" వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల రాధాకృష్ణ మాట్లాడుతూ, కవులు తమ రచనలతో ఈ సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నారని, యువత ఈ రచనల అధ్యయనం వైపు దృష్టి సారించాలని అన్నారు. మరో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న "అనంత విద్యావంతుల వేదిక" అధ్యక్షులు బండి నాగరాజు మాట్లాడుతూ మరుగున పడిన చరిత్రను ఎంతో కృషి చేసి వెలుగుపరిచిన సిద్ధగిరి శ్రీనివాస్ ఎందరికో ఆదర్శప్రాయుడైనాడని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న అడవాల శేషగిరి రాయుడు మాట్లాడుతూ నేడు చరిత్ర కాషాయీకరణలో భాగంగా చరిత్ర అంతా వక్రీకరించబడుతోందని నిక్కచ్చిగా చరిత్రను రికార్డు చేయాల్సిన అవసరం ఉందని, ఆ పని ఇటీవల కాలంలో సిద్ధగిరి శ్రీనివాస్ చేయగలిగారని అన్నారు.

పుస్తక పరిచయసభకు సమీక్షకుడిగా హాజరైన డాక్టర్ అంకె శ్రీనివాస్ పుస్తకాన్ని సమీక్ష చేస్తూ, సిద్ధగిరి ఈ పుస్తక రూపకల్పనలో పడిన కష్టాన్ని, శ్రమని, ఆయన వెచ్చించిన సమయాన్ని, ఈ క్రమంలో వారి ఓర్పుని వెలకట్టలేమని అన్నారు. ఈ పుస్తకం స్థానిక చరిత్రల రూపకల్పనలో మిగతా ప్రాంతాల ఔత్సాహిక రచయితలకు ఒక ప్రోత్సాహంగా నిలబడుతుందని అన్నారు. సమీక్ష ఆసాంతం అందరినీ ఆకట్టుకుంది. చివర్లో రచయిత సిద్ధగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నా ప్రాంతపు చరిత్ర ఆనవాళ్ళను వెతుకుతున్న క్రమంలో నేను రాసుకున్న ఫుట్ నోట్సే ఈ పుస్తకం. అంతే తప్ప ఇందులో నా గొప్పతనం ఏమీ లేదని చాలా వినయంగా ప్రకటిస్తూ తన గొప్పతనాన్ని చాటుకున్నారు. చివర్లో అతిథుల చేతుల మీదుగా రచయితకు చిరు సత్కారం చేశారు. ఆ తర్వాత రచయిత మిత్రులు, సాహితీ సభల నిర్వాహకులు, శాలువాలు, పులహోరాలతో రచయితను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లలిత కళా పరిషత్ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులు కంబదూరి షేక్ నబి రసూల్, మధుర శ్రీ, కొత్తపల్లి సురేష్ , కోటిగారి వన్నప్ప, తరిమెల అమర్నాథ్ రెడ్డి గోవిందరాజులు చేగువేరా హరి, జి.విశ్వనాథ్ రెడ్డి,వలస రమేష్, తలారి రామాంజనేయులు, అడ్వకేట్ చంద్రాచెర్ల హరి, జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్, అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రధానిగా

# నరేంద్ర మోడీ మూడోసారి

## ప్రమాణ స్వీకారం చేయడంపై బీజేపీ నాయకుల సంబరాలు

## కదిరిలో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ



కదిరి , మేజర్ న్యూస్ :

భారత దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయుచున్న సంద ర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు కదిరిలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించ డంతోపాటు భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. పట్టణంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ గారికి ఆధ్వర్యంలో కుటా గుల్ల నుంచి మొదలై కాలేజ్ సర్కిల్, హిందూపురం రోడ్డు, మీదుగా కోనేరు సర్కిల్, జీవిమాను సర్కిల్ , బస్టాండ్ వరకు కొన్ని వందల బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరి గింది. అనంతరం నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ కాలేజ్ సర్కిల్ లో ప్రజలకి స్వీట్లు పంచడం జరిగింది. భారతదేశ అభివృద్ధి కోసం మరోసారి గెలిపించడం జరిగిం దని, ప్రపంచ దేశాలలో భారత దేశా న్ని అభివృద్ధి చెందిన దేశంలో ప్రధానమంత్రి నిలుపుతా రని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతి యాజ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జట్టి ఆంజనేయు లు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు తలుపుల తిమ్మరాజు, పీట్లా కృష్ణ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణప్ప, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్య క్షుడు తలారి మార్కం దేయ, కదిరి రూరల్ అధ్యక్షులు చలపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సెమీఉల్లా, జిల్లా కార్యదర్శి అశోక్, కుంచపు శంకర, కుటాగుళ్ల నారాయణ, కుటాగుల మధు, వాల్మీకి హరి, హరినాథ నాయుడు, బిజెపి జిల్లా నాయకులు ముచ్చుకోట్ల గోవర్ధన్, నాగేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు నందిశెట్టి బాబు, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు బీజేవైఎం జిల్లా నాయకులు, పట్టణ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## పరిటాల సునీతమ్మకు రాచానుపల్లి టిడిపి నాయకుల శుభాకాంక్షలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచిన పరిటాల సునీతమ్మను ఆదివారం నగరంలోని ఆమె నివాసంలో అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు, పసల ఆదినారాయణ, కామక్క గారి రవి, తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు.



## హైదరాబాదులో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఘన స్వాగతం

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లాకు చెందిన కృష్ణారెడ్డి, రాహుల్, వంకాయల శ్రీను, రమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన మైత్రి నగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలసి పూజల అనంతరం ఆయన్ని ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి ఆయన భారీ ఊరేగింపు బయలుదేరారు. బాణాసంచా కలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. పెద్ద ఎత్తున అనంతపురం వాసులు తరలిరావడంతో హైదరాబాద్ నగరంలోని రోడ్లలో సందడి వాతావరణం నెలకొంది. దగ్గుపాటి ఇంటి వరకు ఈ ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ తనకి ఇంతటి స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు. తన విజయం కోసం కేవలం అనంతపురం జిల్లాకు చెందిన పార్టీ నాయకులే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా తన సన్నిహితులు వచ్చి పని చేశారని గుర్తు చేసుకున్నారు. తన విజయంలో వారికి కూడా భాగం ఉందని ఆయన అన్నారు. తనపై ఇంతటి అభిమానం చూపిస్తున్న వారిని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు.



## ఆ అధికారిణి ఏమంతా ప్రత్యేకం!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈమె 2019లో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా మార్పు చెందక ముందే టౌన్ ప్లానింగ్‌లో టిపిబిఓగా అప్పటి కమిషనర్ చల్లా విధులు చేయించడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. అప్పట్లో ఈమెకు నాలుగు చక్రాల వాహనం కూడా ఇచ్చారట.. కార్యాలయంలో ఎవరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు. అప్పట్లోనే కాదు ఇప్పట్లో కూడా ఆర్థికంగా దీల్ కుస్ గా ఉన్న ఈమె ఒకే చోట అది కూడా ఆర్థిక లావాదేవీలు బాగా జరిగే ప్లానింగ్ విభాగంలో పాతుకుపోవడం గమనార్హం. అనంతపురం ప్లానింగ్ విభాగం ఎటు చూసినా అక్రమ కట్టడాలతో సర్వ నాశనం కావడం ప్రజలు గమనించే ఉంటారు. పత్రికల్లో సైతం ఎన్నోసార్లు కథనాలు కూడా వచ్చాయి. ఎన్ని కథనాలు వచ్చినా అవినీతి నిరోధక శాఖ అధికారులు నెలరోజుల పాటు తనిఖీలు చేసి కొండంత అవినీతినీ ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపారన్న వాదనలు తప్ప ఏ ఒక్క అధికారిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దాదాపు ఈ మహిళ టిపిబివోఓ 8 ఏళ్లకు పైబడి నగరపాలక ప్లానింగ్ విభాగంలో పనిచేస్తూ ఉండడం, తన వంతుగా అవినీతిని ఎక్కడ నిర్మూలించకపోవడం చూస్తే అనుమానం కలగకమనదు. ఎవరైనా ఉన్నతాధికారులు, పాలకవర్గ ప్రజాప్రతినిధులు నగరపాలక ప్లానింగ్ విభాగం అవినీతిని ప్రశ్నిస్తేపై అధికారులపై నేట్టేసి తప్పించుకోవడంలో ఈమెకు లేరట ఎవరు సరిసాటి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఆ అధికారిణి ఏమంత ప్రత్యేకం అన్న విషయాలపై ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు స్పందించి నిఘా పెట్టాలని, ప్రభుత్వ ఖజానాకు ప్లానింగ్ విభాగం వల్ల గండి పడకుండా చర్యలు తీసుకోవాలని అనంత ప్రజానీకం కోరుకుంటున్నారు. ఎక్కడికెక్కడ అనంత నగరంలో ఏ ఏ భవంతి నుండి ఎంతెంత మొత్తాన్ని ప్రభుత్వానికి కళ్ళుగప్పి వసూలు చేశారూ, నోటీసులు, ఛార్జ్ సీట్ ల పేరుతో జరిగిన దోపిడీని మేజర్ న్యూస్ మరో కథనంతో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

## భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం

### సంబరాలు జరుపుకున్న లేపాక్షి బిజెపి నాయకులు

**లేపాక్షి మేజర్ న్యూస్:** భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా లేపాక్షిలో బిజెపి మండలాధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భం



గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం సేవకుడగా, శ్రామికుడిగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ మనకు ప్రధానిగా అవ్వడం ప్రతి ఒక్కరు గర్వపడాల్సిన విషయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, జిల్లా నాయకులు బాబు ప్రసాద్, హిందూపురం పట్టణ అధ్యక్షులు కరణం నగేష్, రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి ,చిలమత్తూరు మండల అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి,లేపాక్షి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు నాగభూషణ, ఎస్ మూర్తి, నాయకులు నీరుగంటి అంజి, ఈశ్వర్, పవన్, చంద్రశేఖర్,గిరి, గోపాల్, నగేష్ ,వెంకటేశప్ప,శంకర్, అమర్నాథ్, ప్రకాష్ ,సురేష్ ,ప్రతాపరెడ్డి, సంతోష్ రెడ్డి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.





## మొహమ్మద్ అబ్దుల్ రషీద్ సేవలు మరువలేనివి.. ఆల్ మేవా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మే వా) వ్యవస్థాపక అధ్యక్షులు కీ" శే" మొహమ్మద్ అబ్దుల్ రషీద్ మైనార్టీ ఉద్యోగ వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని ఉభయ జిల్లాల కోర్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఎం. ఏ . రషీద్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మేవా నాయకులు షేక్షావలి, ఫారూఖ్ అహ్మద్ తదితరులు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల్లో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బలోపేతానికి మరియు మైనారిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రషీద్ ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా వీరు గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా చిత్తూరు, పాడేరు హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ విధులు నిర్వర్తించి ఆ శాఖకు వన్నె తెచ్చారన్నారు. వీరు చేసిన సేవలను గుర్తించి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1999లో ప్రత్యేకంగా అవార్డు ప్రధానం చేశారని వక్తలు తెలిపారు. జూన్ 3 న నల్గొండ జిల్లా కేంద్రంలో వున్న తన నివాసంలో ఎం.ఏ.రషీద్ (రిటైర్డ్ ) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ముస్లిం రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. సామాజిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మంచితనానికి మారుపేరుగా రషీద్ అందరి మన్ననలు పొందారని, తెలంగాణ సెక్రటేరియట్ లో ఆల్ మేవా సంఘం ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు, సెక్రటేరియట్ మసీదు నిర్మాణములో భాగస్వామ్యం, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల అభ్యున్నతికి , నిరుద్యోగ యువతను ఉత్తేజం చేసే ఉపన్యాసాలు, ఉచితంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ తదితర కార్యక్రమాలకు ఎం ఏ రషీద్ తన వంతుగా సేవల అందించారని ఆల్ మేవా నాయకులు కొనియాడారు. అనంతరం వీరి పవిత్రఆత్మకు శాంతి కలగాలని దైవ సన్నిధిలో ప్రత్యేక దువా ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా నాయకులు ఫక్రుద్దీన్, ఏ.యం. భాష, దౌలా, మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.





## హీమోఫీలియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం

### ట్రైనీ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

హీమోఫీలియాను నిర్లక్ష్యం చేస్తే కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కావొచ్చని ట్రైనీ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. అనంతపురంలోని ఐఎంఏ హాలులో హీమోఫీలియా సొసైటీ అనంతపురం ప్రతినిధి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన హీమోఫీలియాపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హీమోఫీ లియా వ్యాధిపై బాధితులు, వారి కుటుంబ సభ్యులు అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత మాట్లాడుతూ హీమోఫీలియాతల్లి నుంచి ముఖ్యంగా మగ బిడ్డలకు ఈ వ్యాధి ఎక్కువగా సంక్రమిస్తుందని అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అన్నారు. మహిళలకు ఈ వ్యాధి సోకడం చాలా తక్కువ అన్నారు. హీమోఫీలియా సమస్యతో బాధపడుతున్న వారికి రక్తస్రావం జరిగితే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించాలని కోరారు. ఆ లోగా రోగులు గానీ వారి కుటుంబ సభ్యులు గానీ సొంతంగా ఇంజక్షన్ ఎలా వేసుకోవాలో ఆమె చక్కగా వివరించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రణాలకు గ్యారంటీ లేదని హెచ్చరించారు. రక్తం కారటం మొదలైన వెంటనే గమనించి సొంతంగా సూది వేసుకొని ఆ తరువాత ఆస్పత్రికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. అక్కడ వైద్యులు తదుపరి చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ఏదేమైనా అత్యవసర పరిస్థితుల్లో సొంతంగా లేదా కుటుంబ సభ్యుల సహకారంతో ఇంజక్షన్ వేసుకోవడం లేదా వేయించుకోవడం అత్యంత ముఖ్యమైన ప్రక్రియగా ఆమె వెల్లడించారు. దీనిపై అందరూ కనీస అవగాహన కలిగి ఉండడం శ్రేయస్కరమని అభిప్రాయపడ్డారు. హీమోఫీలియా సొసైటీ అనంతపురం ప్రతినిధి కృష్ణమూర్తి చేస్తున్న కృషిని ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అభినందించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లోని హీమోఫీలియా సొసైటీ ప్రతినిధి వాసుదేవ, హీమోఫీలియా రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మోడీ ప్రమాణ స్వీకారానికి హాజరైన అనంత భాజపా నేతలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారానికి అనంత జిల్లాకు చెందిన భాజపా నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు అంకుల్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు చిరంజీవి రెడ్డి, కడప బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.



## పరిటాల సునీతమ్మకు శుభాకాంక్షలు తెలిపిన దండోరా రమణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన పరిటాల సునీతమ్మను ఆదివారం నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న ఆమె నివాసంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు దండోరా రమణ పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దండోరా రమణ మాట్లాడుతూ పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సునీతమ్మ సహకారంతో దండోరా రమణ కాలనీకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, రోడ్లు, తదితర సమస్యలను పరిష్కరించకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద కిషోర్, కుంటెన్న, నాగరాజు, మల్లికార్జున, చిట్టిపెదన్న, తిప్పేస్వామి, రషీద్, ఓబులేష్ సోము పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటు

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాళసముద్రం సుధాకర్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఈనాడు దినపత్రిక,ఈటీవీ అధినేత ఫిలిమ్ సిటీ వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీ రావు మృతి, పత్రికా మీడియా రంగానికి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాళసముద్రం సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామోజీరావు ఒక లెజండ్ అని, ఒక సామాజిక సందేశవాణి, ఒక్క మాటలో చెప్పాలంటే సమాజానికి ఒక సజీవ శిల్పం అన్నారు. రామోజీ రావు ఆత్మకు శాంతి కలగాలని కోరారు. రామోజీరావు మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు పాత్రికేయులకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఈనాడు,ఈటీవీ నుండి తెలుగు వెలుగు గొప్పదనం గూర్చి ప్రపంచం అంతా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రామోజీ రావు ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరారు.

## డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా జార్జ్ ఏకగ్రీవం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా జార్జ్ రెండవసారిగా ఎన్నికయ్యారు. ఈనెల 8న విజయవాడలోని రెవిన్యూ భవన్‌లో జరిగిన డిటిఎఫ్ 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జార్జ్‌ను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జార్జ్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు అవరోధంగా మారిన 117 జీవో ను రద్దు చేసి ప్రాథమిక విద్యను మాతృభాష లోనే అందించాల న్నారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక ఆర్థిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. జార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయినందుకు అనంతపురము జిల్లా భాద్యులు పురుషోత్తం, చాంద్ బాషా, సుభాన్, కృష్ణ, దౌలత్ ఖాన్, శివ శంకర్ రెడ్డి, మంజుల, కాశమ్మ, సరోజినీ, ధనలక్ష్మి, కవిత విజయ్,సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశంలో ఆదర్శవంతమైన నాయకుడు నరేంద్ర మోడీ : కుందు శ్రీనివాసులరెడ్డి

**– మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు**

శింగనమల,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయు సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కుందు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా , మూడవసారి దేశ ప్రధానమంత్రిగా చేయడం భారతీయ జనతా పార్టీకి ఎంతో గర్వకారణమని తెలియజేశారు. 40 సంవత్సరాలు రాజకీయ జీవితంలో ఉన్నా ఎక్కడ కూడా అవినీతి మరక లేని మచ్చలేని నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని తెలియజేశారు. దేశ చరిత్రలో ఇలా వరుసగా ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా చేసిన నాయకుడు ఎవరు లేరని అది ఒక్క నరేంద్ర మోదీ కే సాధ్యమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందుశ్రీనివాసుల రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి,నరసింహా రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రామంజనేయ రెడ్డి,మధు, ఆర్ఎస్ఎస్ నాయకులు తిరునగరి ఆంజనేయ స్వామి, అనంత శివారెడ్డి, చెన్నారెడ్డి, భీమ లింగేశ్వర్ రెడ్డి, బండి రాజశేఖర్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపితోనే బడుగుల అభివృద్ధి

**– ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పార్లమెంటు, శాసనసభ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిం చిన నేపథ్యంలో ఆదివారం మండల పరిధిలోని మద్దన్నగారిపల్లిలో నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడు తూ అన్ని రంగాలలో వెనుకబడ్డ బడుగు, బలహీనవర్గాలకు అన్ని రంగాలలో తగు ప్రాధాన్యత, రాజ్యా ధికారం, సామాజిక న్యాయం అందిస్తున్న పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. గతంలో అగ్రవర్ణాల అధికార పల్లకి మోసే బోయ లుగా మిగిలిపోయిన బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పించి, రాజ్యాధికారంలో వారికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ఉమ్మడి అనం తపురం జిల్లాలో పలువురు బిసి, ఎస్సీ నాయకులకు పార్టీ తరపున ఎన్నికల భరిలో నిలిపి వారి విజయానికి కూటమి ఎంతో కృషి చేసింది అన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఉమ్మడి జిల్లాలో ధర్మవరం నియోజకవ ర్గానికి కూటమి బిజెపి పార్టీ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ , కదిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా కందికుంట వెంకటప్రసాద్ కు, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పార్థసారథి లను బరిలో నిలిపి వారిని అఖండ మెజార్టీతో చట్టసభలకు పంపిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. బీసీ సామాజిక వర్గం తరపు న గెలవడం హర్షదా యకమన్నారు. బడు గు బలహీన వర్గాల అభివృద్ధితోపాటు, వారి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎనలేని కృషి చేస్తోంద న్నారు. టిడిపి పార్టీకి బడుగు బలహీన వర్గాలు ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారు అన్నారు. అంతకు మునుపు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి 101 టెంకాయ స్వామి సమర్పించారు. అనంతరం మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, రూప పట్టణ అధ్యక్షులు మనోహర్, మాజీ మండల అధ్యక్షులు అశ్వర్థరెడ్డి, బిజెపి నాయకులు బిల్లు కుళ్లాయప్ప, మాజీ సర్పంచ్ జీవుల నాయక్, నాగిరెడ్డి, సిరగారిపల్లి రవి, చినగాని కృష్ణయ్య మోహన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కళలను తప్పక ప్రోత్సహించాలి

**– ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కలవల రామకుమార్, ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు తమ పిల్లలకు కళలను తప్పక ప్రోత్సహించాలని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కలవల రాంకుమార్, ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో గాయత్రి డాన్స్ అకాడమీ వారి 23వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ రకా లపై వేసవికాలంలో శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే మెగా డాన్స్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగిందని, ఈ ప్రోగ్రాం విజయవంతం అయినందునకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కలవల రాంకుమార్, కలవల మురళీధర్ మాట్లాడుతూ ఇటువంటి వివిధ రకాలైనటువంటి డాన్స్ ప్రోగ్రాంలో మన ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. 65 మంది పిల్లలచే క్లాసికల్, వెస్టన్, ఫోక్, మాస్ సాంగ్స్ నేర్పించి, మంచి ప్రదర్శన ఇవ్వడం అటు తల్లిదండ్రులకు, అటు ఆసక్తిగల వారికి ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ డాన్స్ షో చూడడానికి కళ్యాణ మండపం కిక్కరిసిపోయిందని తెలిపారు. డాన్స్ మీద ఉన్న మక్కువ కు ఇదే సాక్షాత్కారమని తెలిపారు. తదుపరి డాన్స్ మాస్టర్ కిషోర్ కుమార్ ను సంఘం వారు సత్కరించారు. తదుపరి 65 మంది డాన్స్ చేసిన వారందరికీ కూడా ముఖ్య అతిథుల చేతులమీదుగా మెమొటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థ కమిటీ వారు, ప్రేక్షకులు, తల్లిదండ్రులు, యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా

# భారీ కేకును కట్ చేసిన బిజెపి నాయకులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు ఎన్‌డిఏ కూట మి నాయకులు భారీ కేక్ కట్ చేసి మిఠాయి లు పంచిపెట్టారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో ప్రధానిగా ముచ్చటగా మూడో సారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభ సంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుపాటి పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అద్యక్షులు కస్సెట్టీ రామోహన్ అధ్యక్ష తన, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు సంక్షేమం కోసం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని కొని యాడారు. అలాగే గడచిన 10 సంవ త్సరాలలో నరేంద్ర మోడీ దేశానికి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. భారతదేశాన్ని మరింత అభవృద్ధి చేస్తారని, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావా లని కోరుకుంటూ మోడీ కి మంచి శక్తిని ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటూ మారో మారు శ్రీ నరేంద్ర మోడీకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిలో శ్రీ సత్య సాయి జిల్లా మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఇంతి యాజ్,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి సమీవుల్ల, టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, దండే రవి,హరి,పాలగిరి మౌలా,హనుమంత్ రెడ్డి, కదిరెడ్డి, ఫయాజ్, జనసేన నాయకులు వెంకటేష్, బిజెపి నాయకులు కె.వి రమణ,రాఘవరెడ్డి,మోహన్ రెడ్డి, నరసింహా రెడ్డి, వెంకట నర్సు, రవి, చలపతి,నరేంద్ర మోడీ అభిమానులు నాయకులు కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం

## – రోటరీ క్లబ్ క్యాంపు నిర్వాహకులు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని క్యాంపు నిర్వహకులు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్- ధర్మవరం, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ వెంకట రమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ళ రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు- శ్రీ చౌడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 170 మంది కంటి రోగులు పాల్గొనగా ఇందులో 117 మంది కంటి ఆపరేషన్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా తో పాటు ఉచిత ఆపరేషన్లు, ఉచిత కంటి అద్దాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చ బడునని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపుగా 1700 మందికి పైగా శిబిరాలను నిర్వహించి కంటి శాస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 1994 నుండి ఇప్పటివరకు దాదాపుగా 34 వేల మందికి పైగా ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాత మామిళ్ళ రంగనాయకులు మాట్లాడుతూ శిబిరము నకు వచ్చిన వారందరికీ డాక్టర్ల యొక్క సూచనలు సలహాలు తప్పక



పాటించాలని తెలిపారు. ఇటువంటి శిబిరాల యొక్క సమాచారాన్ని తమ తమ గ్రామాలలో, పట్టణాలలో అందరికీ తెలియజేసి కంటి వెలుగును ప్రసాదించేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ క్యాంపునకు క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి నిర్వహించి, రోగులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి డాక్టర్ సౌరవ్ పాటిల్, డాక్టర్ సర్జన్ జైన్ వారు వివరించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా ఈ శిబిరంలో రెటీనా పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా కంటి చూపు యొక్క నాణ్యత వెంటనే కనుగొనే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం దాతలను, శంకరా కంటి ఆసుపత్రి డాక్టర్లను, కోఆర్డినేటర్లను ఘనంగా శాలువాతో రోటరీ క్లబ్ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోలిగాల్ల వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్, బివి చలం, శివయ్య, కొండయ్య, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు కోఆర్డినేటర్ శివ ప్రకాష్, రామిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధుడు రామోజీరావు మృతి బాధాకరం

## – కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన అశ్వర్థ నారాయణ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మృతి చాలా బాధాకరమని, వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన అశ్వత్థ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వృత్తిలోనే విశ్రాంతి అంటూ దశాబ్దాలుగా అవిశ్రాంత పయనం సాగించిన మహనీయుడు రామోజీరావు అని తెలిపారు. ఈ సందర్భంగా రామోజీరావు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా, సినీ, వ్యాపార రంగాల్లో ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. అంతేకాకుండా అన్ని రాష్ట్రాలలో తనదైన శైలిలో ఈనాడు టీవీని ప్రసారం చేయడం, సినీ రంగంలో విశేష కృషి చేసి అందరి హృదయాలలో



గూడుకట్టుకున్నాడని తెలిపారు. మార్గదర్శి చిట్ ఫండ్ ను స్థాపించి వందలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించిన మహా వ్యక్తి అని తెలిపారు. నీది నిజాయితీతో ఉంటూ తన కలమనే ఆయుధంగా మలచి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, నిబద్ధత, నవ్యత, అసమాన పనితీరు వంటి అంశాల్లో సరికొత్త ప్రమాణాలను నెలకొల్ప డం జరిగిందని తెలిపారు. శని పరిశ్రమ లకు, మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు వీరి మృతి తీరని లోటు అని తెలిపారు. తెలుగుతోపాటు ఇతర భాష చానల్లోనూ ప్రారంభించడం ద్వారా" ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్" స్ఫూర్తి పట్ల తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. ఆయన తపన, అకుంఠిత దీక్ష, పట్టుదల లాంటివి, విద్య, వ్యాపార సామాజిక అంశాల పైన ప్రభావం చూపడం జరిగిందని తెలిపారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు.

# రామోజీరావుకు ఘన నివాళులర్పించిన పాత్రికేయులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఈనాడు పత్రిక సంస్థ ప్రతినిధి రామోజీరావు మృతి పట్ల పాత్రికేయులు ఘన నివాళులర్పించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఆయనకు నివాళులర్పిస్తు రామోజీ రావు అమర్ హై అని నినాదాలు ఇచ్చారు. అక్కడ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీగా రావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రామోజీరావు పత్రికా రంగానికి ఎనలేని సేవలు చేశారని, లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన మహానుభావుడని కొనియాడారు. అంతేకాక పత్రికా రంగంతో పాటు సేవా రంగం కూడా తనకు ఎంతో ఇష్టం అని భావించి ఎక్కడ విపత్తు జరిగినా అక్క నేనున్నానని వారిని ఆదుకోవడంలో ముందు వరుసలో నిలబడేవారని,



కేరళలో వరదలు వచ్చినప్పుడు అక్కడ నిరాశ్రయులు అయిన వారికి గృహాలు కల్పించిన మహానుభావుడని, ఆయన మృతి ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా యావత్తు భారతదేశానికే తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అశ్వర్థనారాయణ, సురేంద్ర, అతావుల్లా, వెంకటేశ్, గంగాధర, నరసారెడ్డి, మహేశ్, శంకర్, వెంకటేశ్, కిష్టప్ప, ఫకృద్దీన్, లక్ష్మీనారాయణ, బాషా, నందిని, శాన్‌వాజ్, మహేశ్‌తో ఇతరులు పాల్గొన్నారు.



# పరిటాల సునీత సమక్షంలో మండల ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు...

## – శుభాకాంక్షలు తెలియజేసిన రామగిరి తెదేపా నాయకులు..

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం యువ నాయకుడు, పరిటాల వీరాభి మాని, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆదివారం పరిటాల సునీత సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మ్మ కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కృషిచేసిన మారుతి ప్రసాద్ ను అభినందిం చారు. అలాగే రామగిరి లోని తెదేపా కార్యాలయంలో కేక్ కట్ చేసి మారుతి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మారుతి ప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ,సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ , పూజారి అక్కులప్ప, రఘువీర చౌదరి ,రఘురాములు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యార్థుల బ్యాచ్ వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అపూర్వ కలయికలో పూర్వ బాలుర విద్యార్థులు 119, గర్ల్స్ 28 మంది హాజరు కావడం



జరిగింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలవడం అందరిని ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. గురువులైన సత్యనారాయణ బాబు, శ్రీనివాసరావు, నాగభూషణ, యజ్ఞన్న, పార్థసారథి, కృష్ణప్రసాద్, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ లను ఘనంగా సన్మానిం చారు. తదుపరి పూర్వ విద్యార్థులందరూ కూడా మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో, ఉపాధ్యాయుల యొక్క చదువుతో తాము జీవితంలో మంచి స్థానంలో స్థిరప డటం జరిగిందని తెలిపారు. అటువంటి గురువులను, మా తోటి విద్యార్థులను ఒకే వేదిక మీద ఒకే రోజు సంబరాలు జరుపుకోవడం మా జీవితంలో మరుపు రాని రోజు అని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 147 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# గ్రామాల్లో ఘర్షణల జోలికి వెళ్లవద్దు

## – పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు

## – వేలాదిగా తరలివచ్చి శుభాకాంక్షలు వెల్లువ

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎవరూ విజయోత్సాహంలో ఘర్షణల జోలికి వెళ్లవద్దని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు వారం రోజులు కావస్తున్న పరిటాల ఇంటి వద్ద సందడి మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. ఓవైపు వెంకటాపురం.. మరోవైపు అనంతపురం క్యాంపు కార్యాలయం వద్ద జనసంద్రం కొనసాగుతోంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలు నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రామగిరి సర్కిల్ పోలీసు అధికారులతో పాటు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు కూడా పరిటాల ఇంటి వద్దకు తరలిరావడంతో అక్కడ ఒక సందడి వాతావరణం నెలకొంది. మరోవైపు ఇతర జిల్లాల నుంచి కూడా నాయకులు కార్యకర్తలు రావడంతో పరిటాల ఇంటి వద్ద కోలాహలం నెలకొంది. ప్రతి ఒక్కరూ శాలువాలు, పూలహారాలతో పరిటాల సునీతతో పాటు ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను సన్మానిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చిన ప్రతి ఒక్కరిని పరిటాల సునీత, శ్రీరామ్ ఇద్దరూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విజయోత్సహంలో పార్టీ శ్రేణులంతా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అయితే ఎవరూ గ్రామాల్లో ఘర్షణల జోలికి వెళ్ళవద్దన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలన్నదే పార్టీ సిద్ధాంతం, మా



లక్ష్యం కూడా అని వారు స్పష్టం చేశారు. మరోవైపు గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేయాల న్నది మనము ముందస్తుగానే ఒక ప్రణాళికతో ఉండాలని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావా లని వారు సూచించారు.

## ఎమ్మెల్యే కందికుంటకు శుభాకాంక్షలు తెలిపిన కదిరి ఆర్టీసీ డిఎం, అసిస్టెంట్ మేనేజర్లు



కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించి వారు సంతోషంగా ఉద్యోగం చేసుకునేట ట్లు చేయగలమని కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఆదివారం కదిరి డిపో మేనేజర్ మైనుద్దీన్, అసిస్టెంట్ మేనేజర్లు హరిత, హరి మోహన్, అసోసి యేషన్ నాయకులు ఎన్వి రమణ, రామ కృష్ణ, బైరిశెట్టి, అశ్వర్థ మయ్య , నారాయణ స్వామి, రామచంద్ర, బాబు ఖాన్ తది తరులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదు పరి కదిరి డిపోకు రావాల్సిన నూతన బస్సు సర్వీసులు రూట్లను సమీక్షిం చారు. కదిరి డిపో అభి వృద్ధికి తన వంతు కృషి చేయగలరని నాయకులకు హామీ ఇచ్చారు.

## పుట్టపర్తిలో రోడ్డు ప్రమాదం

### – ముగ్గరికి తీవ్రగాయాలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం కంబాలపర్తి గ్రామ సమీపంలో ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. నల్లమాడ నుంచి పుట్టపర్తికి ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న మెకానిక్ కిరణ్ ద్విచక్ర వాహనం పై ముగ్గురు వస్తుండగా పుట్టపర్తి నుంచి నల్లమాడకు మరొక ద్విచక్ర వాహనం అన్నా చెల్లెలు వెళు తుండగా ఎదురెదురుగా ఢీకొని ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డిపోకు చెందిన కిరణ్ తో పాటు మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కిరణ్ తలకు, కాలికి బలమైన గాయాలయ్యాయి. పుట్టపర్తి నుంచి నల్లమాడ కు తిరిగి వెళుతున్న రామాంజనేయ వ్యక్తికి కాలు విరిగిపోవడంతో అతని పరిస్తితి విషమంగా ఉంది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా స్థానికులు బావిస్తున్నారు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలను ఆరాతీస్తున్నారు.

## రామోజీరావు మృతికి నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనాడు, ఈటీవీ అధినేత రామోజీరావు మృతి కి ఇండియన్ మైనారిటి హక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కడియాల ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆదివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి ఆ సంఘం నాయకులు పూలుమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కడియాల ఫక్రుద్దీన్ మాట్లాడుతూ రామోజీరావు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వయంకృషితో పారిశ్రామికవేత్తగా ఎదిగారని కొనియాడారు. ఈటీవీ ,ఈనాడు సంస్థలను నెలకొల్పి ఎందరో జర్నలిస్టులను సమాజానికి అందించారని కొనియాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా హైదరాబాదులో ఫిలిం సిటీని నెలకొల్పి చిత్ర రంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన నిర్మించిన చిత్రాల ద్వారా కూడా ఎందరో నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేశారని తెలిపారు. ఆయన స్థాపించిన సంస్థల ద్వారా పరోక్షంగా ,ప్రత్యక్షంగా వేల మందికి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరనిలోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కుమార్, సింగంశెట్టి నాగభూషణం, హబీబుల్లా ,భాష చంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ బి.కె పార్థసారథికి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### – కురువ సంఘం నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:– సుదీర్ఘకాలం టిడిపిలో ఉంటూ వివిధ ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజా అభివృద్ధికై పాటుపడుతూ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ద్వారా హిందూపురం ఎంపీగా గెలుపొందిన బికె పార్థసారథికి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని కురువ సంఘం నాయకులు విన్న వించారు, ఈ సందర్భంగా స్థానిక కురుబ సంఘం నాయకులు ఆదివారం హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంలో ఎంపీ బి కే పార్థసారథి కి, రాష్ట్ర అసెంబ్లీ మంత్రివర్గంలో పెనుగొండ తాజా ఎమ్మెల్యే సవితమ్మకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు, టిడిపి ఆవిర్భావం నుండి కురుబలు ఆ పార్టీకి వెన్నంటగా ఉంటూ పార్టీ విజయం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు, ఎన్డీఏ ద్వారా హిందూపురం ఎంపీగా గెలుపొందిన కురుబ బి కే పార్థసారథికి కేంద్ర మంత్రిగా ఎంపిక చేయాలని కోరారు, ఇదేవిధంగా పెనుగొండ కూటమి అసెంబ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కురుబసవితమ్మకు రాష్ట్ర మంత్రిగా నియమించాలని



విన్నవించారు , ఇటు పార్టీ అటు ప్రజాభివృద్ధికి కృషి చేసే కురుబ ప్రజాప్రతినిధులకు మంత్రులుగా అవకాశం కల్పించాలని జాతీయ బిజెపి అధిష్టానం,రాష్ట్ర టిడిపి అధిష్టానం నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబసాధికారత కన్వీనర్ మల్లికార్జున, కురువ సంఘం నాయకులు జగదీష్ ,నటరాజ్, బాలకృష్ణ, శ్రీధర్, రమేష్ ,హరీష్, గోపాల్, రామకృష్ణ, మోహన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి ఎమ్మెల్యే కందికుంటకు మంత్రి పదవి ఇవ్వాలి

### – ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాయలసీమలో బీసీ లలో బలమైన నాయ కుడు, అన్ని కులాలను కలుపుకొని వెళ్లే కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షు డు ముఖ్య అనిల్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ 2004 నుండి 2024 వరకు సుమారు 20 సంవత్సరాలు కదిరి నియోజకవర్గం లో పేదలసంక్షేమ%శీ% కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ పేదలకు అండగా నిలిచారని, ఒక మాస్ లీడర్ గా పేరు తెచ్చు కున్నారు. గెలిచినా ఓడినా ప్రజల్లో ఉంటూ ఎవరైనా తన దగ్గరకు సాయం కోసం వస్తే వెంటనే స్పందించి ఎంతో కొంత సాయం చేసి, మన్నల్ని పొందినట్లు తెలిపారు. పేదలకు పెళ్లి చేయ డానికి ఆర్థిక సాయం, ముస్లిం ల కోసం షాదీమహల్ సొంత డబ్బు ఇచ్చి కట్టించ డం, దేవాలయాలకు ఆర్థిక సాయం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సహాయాలు చేసి కులామతాలకు అతీతంగా ముందుకు పోయాడు. అధికారం ఉన్న లేకున్నా పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు.అనంతపురం ఉమ్మడి జిల్లాలో పార్టీ తరుపున అన్ని కులాల ప్రజల కోసం పోరాటం చేస్తూ మంచికి చెడుకు వెన్నంట ఉంటూ మంచి చేసిన ప్రసాద్ అన్నకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వా



లని ఆలిండియా బంజారా ఉద్యోగ సేవా సంఘం కదిరి డివిజన్ వారు కోరుకుంటు న్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే టీడీపీకి పెట్టని కోట అని చెప్పవచ్చు. చేనేత సామాజికవ ర్గానికి చెందిన ఎంఎల్ఏ కంది కుంట కదిరి నియోజకవ ర్గంలో గెలవడం అంటే చాలా కష్టం. ఈ నియోజకవర్గం పై మంచి అవగాహన ఉన్న ఈ కదిరి నియో జకవర్గానికి అభివృద్ధి పరచడంలో ఎంఎల్ఏ కంది కుంట వెంకట ప్రసాద్ మంత్రి అయితే ఈ ప్రాంతం చక్కగా అభివృద్ధి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సత్య జిల్లా ఏఐబిఎస్ఎస్ యువజన విభాగం ప్రెసిడెంట్ అనిల్ నాయక్, డివిజన్ సీనియర్ నాయకుడు బంజారా రవి నాయ క్ ,నాగరాజు నాయక్, రాము నాయక్, బాలాజీ నాయక్ , బాలు నాయక్ ,శివా నాయక్,రవి శంకర్ నాయక్,సురేంద్రనాయక్ ,రామ్ కుమార్, శ్రీరాముల నాయక్ , శ్రీనివాసులు పాల్గొ న్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు..



తనకల్లు,మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం తనకల్లు మండల భారతీయ జనతా పార్టీ నాయ కులు ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి, చిట్టచివరి ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందించా రని, దేశ ప్రధాని నరేం ద్ర మోడిని మరొక సారి ప్రజలు దీవించారని కొనియాడారు . అనంతరం మండల అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించు కున్నారు. ఘనంగా జరుపుకో వడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్య సాయి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు హసనాపురం చంటి, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు బావ పక్రుద్దీన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వేమ నారాయణ, మాజీ ఎస్సీ మోర్చా కార్య దర్శి నరేష్, గిరిజన మోర్చ జిల్లా ఉప అధ్యక్షులు లక్ష్మీనా రాయణ, మండల్ ఉప అధ్యక్షులు సురేంద్ర, ధార్మిక సెల్ జిల్ కో కన్వీనర్ బాలాజీ, జానకి రామ్, భార్గవ సేవా భారతి ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు

### – పలు గ్రామాల్లో మొక్కులు తీర్చుకున్న తెలుగుదేశం నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ గెలుపొందడం, తెదేపా అధికారం లోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అవు తుండడంతో ఆది వారం మండల పరిధి లోని మండ్లిపల్లి, రెడ్డివారి పల్లి, బత్తిని వారి పల్లి గ్రామాల టిడిపి నాయకులు గ్రామ దేవత గంగ మ్మకు ప్రత్యేక పూజ లు, చేసి మొక్కులు తీర్చు కున్నారు. రెడ్డి వారి పల్లిలో బోనాల తోపాటు 101 టెంకా యలు కొట్టారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం, జనసేన, బిజెపి ఉమ్మడిగా రాష్ట్రంలో ఘనవిజయం సాధిం చడంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని దేవుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, దేశాయి విదుర శేఖర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్, సోంపాలెం నాగభూ షణం మునెప్ప, వెంకటప్ప, వేమనా రాయణప్ప, సూర్య నారాయణ, కిష్టప్ప, మైనార్టీ నాయకులు రెడ్డి ఖాన్ ఖాదర్ బాషా సునీల్, లక్ష్మన్న,ఓబు లేసు, కదిరప్ప, రమణ, నరసింహులు, రమేష్, భీమన్న, వెంకటేష్, శ్రీనివాసులు గంగులప్ప, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# పేదరికం చదువుకు అడ్డం కాకూడదు

## – అకుంఠిత దీక్షతో చదువు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది – శ్రీ పద్మశాలీయ బహూత్తమ సంఘం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, అకుంఠిత దీక్షతో చదువు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు లభ్యమవుతుందని శ్రీ పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2023–24వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ మంచి మార్కులు సాధించిన పద్మశాలీయ కుల బాంధవుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహ, అభినందన సభను బ్రాహ్మణ వీధిలోని శ్రీ పద్మశాలీయ కళ్యాణ మండపంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము పద్మశాలీయ బహూత్తమ సంఘము ద్వారా పదవ ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సంఘం తరఫున నగదు బహుమతులను ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకొని, మరింత చదువును పెంపొందిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.

పదవ ఇంటర్మీడియట్ పరీక్షల్లో బాలురు, బాలికలకు వేరువేరుగా నగదు బహుమతులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పదవ తరగతి ప్రథమ లో అనూష, ద్వితీయ లో పూజిత, తృతీయ లో తన్మయి, తదుపరి బాలురలలో ప్రథమ దుర్గా సాయి చరణ్, ద్వితీయ ధరనేశ్వర్, తృతీయ లో సాయి తేజ, అదేవిధంగా 90 శాతము మార్పులు తెచ్చిన త్రిష, శరణ్య, తేజస్విని, యశస్విని కార్తీక,



బాలురలలో జింక కార్తీక్ లకు ఒక్కొక్కరికి 2,116 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. బాలురు బాలికలలో ప్రథమ నగదు బహుమతి రూ.4,016లు, ద్వితీయ నగదు బహుమతి రూ.3, 516లు, తృతీయ బహుమతి రూ.3,116లు సంఘం ద్వారా పంపిణీ చేయడం జరిగింది.

అంతేకాకుండా దివ్యాంగులైన మునీంద్రకు రూ.10,116లు ఇవ్వగా, తదుపరి ఇంటర్మీడియట్ లో కూడా బాలురు, బాలికలకు వేరువేరుగా ఇవ్వడం జరిగిందని, ఇందులో ప్రథమ లో పూజిత, ద్వితీయ లో అర్చనా కేదారాశ్వరి, తృతీయ లో గిరిష్మా, తదుపరి బాలుర లలో ప్రథమలో చైతన్య, ద్వితీయ లో చైతన్య కుమార్, తృతీయ లో హరీష్ లకు, 90 శాతం మార్కులలో బాలుర లలో హరీష్ కుమార్, బాలికలలో భవ్య, లావణ్య, లక్ష్మీ, భావన లకు ఒక్కొక్కరికి రూ.4,116ల నగదు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వడం జరిగిం దన్నారు. ఇంటర్మీడియట్ లో ప్రథమ వచ్చిన వారికి రూ.5,116లు, ద్వితీయ లో రూ.4,516లు, తృతీయలో రూ. 4,116లు ఇవ్వడం జరిగిందన్నారు. పద్మశాలి కుల బాంధవులందరూ కూడా చదువులో మరిం తగా రాణించాలని, చదువుకు తగ్గ ఆర్థిక సహాయాన్ని సంఘం ద్వారా భవిష్యత్తులో కూడా తాము అందించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి బుడగల శంకర్, కోశాధికారి పొలాల పుల్లయ్య, సంఘం సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేశారు. ఇటువంటి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు సంఘముకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, కళలను ఇనుమడింప చేయాలి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కళలను ఇనుమడింప చేయాలని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతిలో మానస నృత్య కళా కేంద్రం వారి వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఆర్టిస్ట్– హైదరాబాద్ అల్లరి అర్జున్, ఆంధ్రప్రదేశ్ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్ది పోగు ఆనంద్, అబ్బా టీవీ అనంతపురం డాక్టర్ హరిప్రసాద్, జబర్దస్త్ కమెడియన్ ఆర్టిస్టు తేజోమూర్తుల మురళీధర్, పులివెందుల హరి, వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానస నృత్య కళాకేంద్రం గురువు మానస మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అనగా నెల రోజుల్లో 50 మందికి వివిధ రకాల నాట్యములను నేర్పించడం జరిగిందని, ఈనాట్యకళను మరింత విస్తరింప చేయడమే నా లక్ష్యము అని తెలిపారు. 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నాట్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొంటోల్లను అందజేశారు. తదుపరి ముఖ్య అతిథులు మాట్లాడుతూ మానస చిన్నతనం నుండే చదువుతోపాటు నాట్య కళమీద ఆసక్తి చూపెదని, మరింత మందికి నేర్పడానికి తనకున్న పట్టుదల గొప్ప విషయమని తెలిపారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో జిల్లాలలో తన ప్రదర్శన, శిష్య బృందంతో పాటు ఇవ్వడం ధర్మవరం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వీరి ప్రదర్శన ప్రేక్షకుల్ని, తల్లిదండ్రులను ముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కదిరి నడిబొడ్డున దిష్టిబొమ్మలా దిమ్మె

### – మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహ ప్రతిష్టకు నోచుకోని వైనం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణ నడి బొడ్డున మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ విగ్రహం ఉండేది. కొన్ని సంవత్సరాలు క్రితం ఓ లారీ అదుపుతప్పి దిమ్మెను ఢీకొనడంతో విగ్రహం దెబ్బతిని దిమ్మె కూలడం జరిగిం ది. దీనితో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి దిమ్మెను నిర్మించారు. అని ఇందిరాగాంధీ విగ్రహం ఏర్పాటుకు గ్రహణం చుట్టుకుంది. సంవత్సరాలు గడుపుతున్న విగ్రహ ఏర్పాటుకు నోచుకో వడం లేదు. దీనితో దిమ్మె పట్టణ నడిబొడ్డున దిష్టిబొమ్మలాగా మారింది. కదిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నా కూడా విగ్రహం ఏర్పాటు చేయాలన్న ఆలోచన లేకుండా పోవడంపై పట్టణవా సులు తీవ్ర విమర్శల వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలు అందించారని అలాంటి మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటుకు సంవత్సరాలు పడుతుందంటూ పట్టణవాసులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి

## ప్రజలు సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టారు...

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్: ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా అమిలినేని సురేంద్రబాబు ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా వై సత్య కుమార్ యాదవ్ గెలుపొందడంపై కళ్యాణదుర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు కామక్కపల్లి సుబ్రహ్మణ్యం స్వగృహంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు మాట్లాడుతూ ప్రజలు సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టారని ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా పారదర్శకంగా కేంద్రంలో రాష్ట్రంలో పరిపాలన అందిస్తూ గెలుపొందిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు కే రామకృష్ణ సీనియర్ నాయకులు చెక్క సుబ్రహ్మణ్యం నరసింహమూర్తి జిలాన్ భాష కుందుర్పి మండల అధ్యక్షుడు వెంకటేష్ కరేగౌడ్ తలారి కిష్టప్ప కామక్కపల్లి సుబ్రహ్మణ్యం సత్య ప్రకాష్ కృష్ణమోహన్ రెడ్డి, చాపిరి రాజేష్ లోకేష్ గణేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

